**విజయవాడ నగర పోలీస్ కమీషనర్  కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.06.11.2017.**

## <u>సెల్‌ఫోన్ దొంగతనానికి పాల్పడిన ముగ్గురు పాత నేరస్తుల అరెస్ట్</u>

### *వారి వద్దనుండి రూ.25 వేలు విలువ చేసే రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం*

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసువారు దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడం పాత నేరస్తులు, జైలునుండి విడుదల అయిన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ క్రమంలో భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధి, గొల్లపూడి ఏరియాలో గల ఆయూష్ ఆఫిస్ దగ్గర బయట పెట్టిన కాలేజ్ బ్యాగ్‌లోని ఒక సెల్‌ఫోన్ మరియు నగదు అదేవిదంగా టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి, పైపుల రోడ్డు ఏరియాలో ఒక ఇంటి వరండాలో చార్జింగ్ పెట్టిన ఒక సెల్‌ఫోన్‌ను దొంగిలించిన ముగ్గురు నిందితులను ది.06.11.17న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచరం మేరకు వారిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.25 వేలు విలువ చేసే 2 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

<u>**అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :**</u>

1) విజయవాడ, చిట్టినగర్‌కు చెందిన నాయని ప్రభుకుమార్ (20) **(పాతనేరస్తుడు)**
2) విజయవాడ రూరల్, జక్కంపూడికి చెందిన సంగెపు నవీన్ (22) **(పాతనేరస్తుడు)**
3) విజయవాడ. ఖుద్దూస్ నగర్‌కు చెందిన చెప్పు రసోనూ (20)

విచారణలో...పైనిందితులు స్నేహితులు వీరు చెడు వ్యసనాలకు అలవాటు తేలికగా డబ్బులు సంపాదించాలని దొంగతనాన్ని ప్రవృత్తిగా ఎంచుకుని దొంగతనాలు చేస్తూ వీరిలో ప్రభుకుమార్ మరియు నవీన్‌లపై టూటౌన్, అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో దొంగతనం మరియు గంజాయి కేసులలో జైలుకు వెళ్ళి వచ్చినారు అయినా వీరు జైలు నుండి బయటకు వచ్చినతరువాత వారి పాత ప్రవృత్తిని మానకా మరలా దొంగతనం చేయడం ప్రారంభించినారు. ఈ క్రమంలో పై ముగ్గురు కలసి సుమారు 9 నెలల క్రితం భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధి, గొల్లపూడి ఏరియాలో గల ఆయూష్ ఆఫిస్ దగ్గర బయట పెట్టిన కాలేజ్ బ్యాగ్‌లోని హెచ్.టీ.సి సెల్‌ఫోన్ మరియు నగదు దొంగిలించారు. మరలా 2017–అక్టోబర్ నెలలో టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి, పైపుల రోడ్డు ఏరియాలో ఒక ఇంటి వరండాలో చార్జింగ్ పెట్టిన శ్యామ్‌సంగ్ సెల్‌ఫోన్ మరియు నగదు దొంగిలించి నగదును ఈ ముగ్గురు వారి చెడు వ్యసనాలకు ఖర్చుపెట్టుకున్నారు. ప్రస్తుతం దొంగిలించిన సెల్‌ఫోన్‌లను కూడా అమ్ముకుని వాటిద్వారా వచ్చే నగదుతో వారి వ్యసనాలను తీర్చు కోవచ్చు అనుకున్నాడు.

ఈ నేపథ్యంలో భవానీపురం, టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లలో భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసువారికి పంపగా సి.సి.ఎస్ పోలీసువారు పాతనేర్తులపైన నిఘాపెట్టగా ఈ క్రమంలో ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిది, శివాలయం వీధిలో దొంగిలించిన హెచ్.టీ.సి మరియు శ్యామ్‌సంగ్ సెలఫోన్స్‌ను పైనిందితులు అమ్ముతుండగా సి.సి.ఎస్ పోలీసువారికి రాబడిన సమాచారం మేరకు వీరిని ది.06.11.17న అరెస్ట్ చేసి, వారి వద్దనుండి రూ.25 వేలు విలువ చేసే 2 సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --